
సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు..

గడప గడపకు కార్యక్రమంలో మంత్రి నాగార్జున



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి నాగార్జున

వేమూరు: సంక్షేమం, అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. అమృతలూరు మండలంలోని ఇంటూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్ల సమస్యను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సబ్‌ప్లాన్ నిధుల ద్వారా దళితవాడల్లోని రోడ్లన్నిటిని వేయడం జరుగుతుందని మంత్రి వారికి సమాధానం ఇచ్చారు. ఇంటూరు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్ర, జడ్పీటీసీ మూల్పూరు లావణ్య, కూచిపూడి సొసైటీ అధ్యక్షుడు యలవర్తి సురేష్, సర్పంచ్ మొద్దు జీవమణి, ఎంపీటీసీ తుమ్మ వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి వీరభద్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆనందకుమారి, బొట్టు మోషె, గుమ్మడి రవిరాజా, కంభం శ్యామేలు, సొసైటీ అధ్యక్షుడు కాజా శంకర్‌రెడ్డి, దంతు కృష్ణారెడ్డి, భీమవరపు సాంబిరెడ్డి, దుండి రాఘవరెడ్డి, అవుతు ముత్తారెడ్డి, ఆర్.మోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, దాది సుబ్బారావు, ఓలేటి శివాజీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

7న నాగేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

భట్టిప్రోలు: వెల్లటూరు లాక్ సెంటర్‌లో కొలువైన శ్రీ కనకదుర్గ మహంకాళి నాగేంద్రస్వామి ఆలయ 15వ వార్షికోత్సవం మార్చి 7వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జొన్నా సుబ్బారావు భవాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఆలయంలో గణపతి పూజ, అభిషేకాలు, కుంకుమ పూజ, శ్రీ రమా సహిత సత్యన్నారాయణ వ్రతం జరుగుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఉంటుందని తెలిపారు.

కంటి రక్షణపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

రేపల్లె: ప్రతి ఒక్కరూ కళ్లను రక్షించుకోవటంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఎస్పీ మురళీకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని మేకావారివీధిలో పాత నాగరాజు కంటి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పట్టణంలో అత్యాధునిక పరికరాలతో కంటి వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, వైద్యుడు రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



బాపట్ల అర్బన్: మండలంలోని పిన్నిబోయిన వారిపాలెం గ్రామంలో శుక్రవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని జడ్పీటీసీ పిన్నిబోయిన ఎస్తేరురాణి ప్రారంభించారు. వైద్యులు కంటి సమస్యలతో బాధపడుతున్న 117 మందికి పరీక్షలు నిర్వహించారు. 31 మందికి శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు. 56 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కర్లపాలెం ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. శిబిరంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, ఆసుపత్రి జూనియర్ అడ్మినిస్ట్రేటర్ వెంకట్, విజన్ టెక్నీషియన్ శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ప్రతినిధి మణికంత, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల్లోకెళ్లాలి..పరిపాలనను వివరించాలి

మంత్రి మేరుగ నాగార్జున దిశానిర్దేశం



గృహసారథులకు సూచనలిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్కరికీ వివరించి, తిరిగి అధికారంలోకి వచ్చేందుకు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం కొల్లూరులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని, మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీల అమలును వివరించడంతోపాటు, ఒక్కో కుటుంబానికి చేకూరిన లబ్ధిని చెప్పాలన్నారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వం 14 ఏళ్ల కాలంలో పరిపాలనా వైఫల్యాలు వివరించాలని సూచించారు. తనతో సహా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహకరించుకుంటూ పార్టీ విధానాలను చిత్తశుద్ధితో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కరుడుగట్టిన టీడీపీ నాయకుల ఇళ్లకు కూడా సంక్షేమ పథకాల లబ్ధిని అందజేస్తున్న ఘనతను చాటిచెప్పాలని మంత్రి స్పష్టం చేశారు. అర్హత ఉన్నా.. సంక్షేమ పథకాలు అందని వారుంటే వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. వేమూరు నియోజకవర్గానికి కొల్లూరు మండలం హృదయం లాంటిదన్నారు. ఎంపీపీలు కమ్మెల నాంచారమ్మ, జాలాది రూబేన్, జడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచ్‌లు సనక వెంకట్రావు, గుంటూరు నీలాంబరం, సూరపనేని వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, బావిరెడ్డి వెంకట్రామయ్య, గరిక సీలిమ, అమిరిశెట్టి శ్రీధర్, పొలిమట్ల ఆనంద్, మండల సచివాలయాల కన్వీనర్ అయిల సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యదేవర రామకృష్ణ, కమ్మెల సాంబయ్య, కూచిపూడి మోషే, చిలక ప్రకాశం, మేకతోటి ఏలియ్య, కట్టుపల్లి సోమయ్య, నర్ర బుల్లిబాబు, పరిశ రంగారావు, ఆళ్లమూడి మధు, కనపర్తి మోహన్, ఉప్పు శ్రీనివాసరావు, సుగ్గున మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ పర్యటనకు రైతులు తరలిరావాలి

బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ అబ్దుల్ సత్తార్



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ అబ్దుల్ సత్తార్

భట్టిప్రోలు: ఈ నెల 27న తెనాలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ అబ్దుల్ సత్తార్ కోరారు. మూడవ విడత వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్, డిసెంబర్‌లో మాండూస్ తుపాను ప్రభావిత రైతులకు పంట నష్ట పరిహారం నగదును సీఎం జగన్ విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు.. శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి రైతులు తరలి వెళ్లేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రైతు శిక్షణ కేంద్రం డీడీఏ ఎం.విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఏడీఏలు లక్ష్మి, సయ్యద్ అక్తర్ హుస్సేన్, భట్టిప్రోలు, చుండూరు, కొల్లూరు, వేమూరు, అమృతలూరు వ్యవసాయ శాఖాధికారులు గొల్లపోతు మీరయ్య, ఆదంబాబు, ఆర్ వెంకటేశ్వరరావు, సునీత, వి.లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలో పూజలు చేస్తున్న భక్తులు

నిజాంపట్నం: అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం కనులవిందుగా జరిగింది. మండలంలోని అడవులదీవిలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి, మదన్ దంపతులు సహకారంతో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కూచిబొట్ల శ్రీరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఎంపీ మోపిదేవి వెకటరమణారావు, ఆయన సతీమణి అరుణభాస్కరి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి శివమనోహర్ నాయడు, బౌడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరనాథబాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ, మాజీ ఎంపీపీ ప్రసాదం వాసుదేవ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భారీగా అన్నదానం చేశారు. సర్పంచ్ శౌంతి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు బందారు రామారావు, కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ నల్లపాటి రామయ్య, ఎంపీటీసీ రాజేష్‌ఖన్నా, నాజర్‌ఖాన్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో సచివాలయ ఉద్యోగిని ఆత్మహత్య



తోట సరళ (ఫైల్ ఫోటో)

కొల్లూరు : అనారోగ్య సమస్యలతో వేమూరు సచివాలయం–2లో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా చేస్తున్న సరళ (28) శుక్రవారం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. కొల్లూరుకు చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి తోట సూర్యనారయణ, కుమార్తె సరళ, కుమారుడితో.. స్థానిక గౌడపాలెం గుంటపునుగులు చెట్టు ప్రాంతంలో నివసిస్తున్నారు. కరోన కారణంగా తల్లి మరణాన్ని జీర్ణించుకోలేని సరళ.. ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో ఆమె తన గదిలో చున్నీతో ఉరి వేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు కొల్లూరు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రజా సంక్షేమానికి చిరునామా జగన్ పాలన

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి



లబ్ధిదారుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల అర్బన్: ప్రజా సంక్షేమానికి చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని మరుప్రోలు పంచాయతీ పరిధిలోని మద్దిబోయినవారిపాలెంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న విధానాన్ని ఎమ్మెల్యే కోన రఘుపతి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పేదల సంక్షేమమే లక్ష్యంగా నవరత్నాలతో పాటు పలు పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మండల పార్టీ ప్రెసిడెంట్ కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, చేజర్ల నారాయణరెడ్డి, వడ్డీముక్కల డేవిడ్, గవిని కష్ణమూర్తి వీరారెడ్డి, జి.వెంకటేశ్వరరావు, అట్ల ప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ ఎ.రాధాకష్ణ, రూరల్ ఎస్సై వెంకటప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

భట్టిప్రోలు: భట్టిప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పల్లెకోన ఫీడర్‌లో శనివారం ఉదయం 7నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఇన్‌చార్జి ఏఈ పి. ఏడుకొండలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణంగా వేమవరం, సూరేపల్లి, తాతావారిపాలెం, రాచూరు, పడమటి పాలెం, కోనేటిపురం, జంపనివారిపాలెం, పల్లెకోన, ఆళ్లమూడి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

మంచినీటి సౌకర్యానికి ప్రాధాన్యం

బాపట్ల: జగనన్నకాలనీలో మంచినీటి సౌకర్యం కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎ.భాను ప్రతాప్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్యాడిసన్‌పేటలోని వైఎస్సార్ జగనన్న కాలనీలో మంచినీటి బోర్లను పరిశీలించారు. మూలపాలెం, బేతనీకాలనీలోని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. డీఈ శ్రీనివాసరావు ఉన్నారు.

దివ్యాంగులకు అండగా నిలిచిన జగనన్న



ఎంపీ మోపిదేవిని సత్కరిస్తున్న రామయ్య

రేపల్లె: వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చల్లా రామయ్య ఎంపీ మోపిదేవి వెంకటరమణారావును శుక్రవారం ఆయన గృహంలో కలిశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు నిరంతరం అండగా నిలుస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీలో దివ్యాంగుల విభాగం ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు సీఎం వైఎస్ జగన్‌కు, ఎంపీ మోపిదేవికి రామయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ మోపిదేవిని సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శీలం భరత్ (సోమయ్య), అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు జానం మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల నాయకులు షేక్ ఖాదర్ వలి, దోవా గోపి తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి

భట్టిప్రోలు: తల్లీబిడ్డ ఆరోగ్య సంరక్షణకు వైద్య, ఆరోగ్య సిబ్బంది శ్రద్ధచూపాలని భట్టిప్రోలు సర్పంచ్ దారా రవి కిరణ్మయి పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయంలో శుక్రవారం కన్వర్‌జెన్సీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి కిరణ్మయి మాట్లాడుతూ రక్తహీనతతో బాధ పడుతున్న వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

భట్టిప్రోలు: సీపీఐ ఆధ్వర్యంలో మార్చి 2న విజయవాడలో జరగనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు కోరారు. శుక్రవారం భట్టిప్రోలులోని లేఅవుట్లను ఆయన సందర్శించారు. సీపీఐ రేపల్లె, వేమూరు నియోజకవర్గాల కార్యదర్శులు జి.బాలాజీ, బి.శ్రీనివాసరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలివ్వాలని, టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు తక్షణమే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

కొమ్మమూరు కాల్వలో యువకుడి గల్లంతు

తెనాలిరూరల్: కొమ్మమూరు కాల్వలో యువకుడు గల్లంతయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మాచవరానికి చెందిన 22 ఏళ్ల సయ్యద్ యాసిన్ సంగం డెయిరీలో పని చేస్తున్నాడు. ఉదయం తెనాలి మండలం సంగం జాగర్లమూడిలోని కొమ్మమూరు కాల్వ వద్ద బహిర్భూమికి వెళ్లిన అతను కాల్వలో పడిపోయాడు. స్థానికులు గమనించి అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది వెళ్లి గాలించినా ఫలితం లేకుండాపోయింది. ఘటనపై రాత్రి వరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు.

రైతుల అభ్యున్నతికి పెద్ద పీట



పాలాభిషేకం చేస్తున్న విజయ్‌కుమార్, రైతులు

అల్లూరు(కర్లపాలెం): రైతుల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అల్లూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు మండే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరు సొసైటీ కార్యాలయంలో విజయ్‌కుమార్ రైతులతో కలసి సీఎం జగన్, ఎమ్మెల్యే కోన రఘుపతి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, నగదు రైతుల ఖాతాల్లో జమ చేయటం అభినందనీయమన్నారు. అల్లూరు సొసైటీ పరిధిలో మొత్తం 398మంది రైతుల ఖాతాల్లో సుమారు రూ.4కోట్లు జమ అయ్యాయని తెలిపారు. రైతులు శివారెడ్డి, రాజ్‌కిరణ్, పవన్, సుబ్రమణ్యం, బాబు, సురేష్ తదితరులు ఉన్నారు.

రైతు పక్షపాతి సీఎం వైఎస్ జగన్



సీఎం జగన్, ఎమ్మెల్యే కోన రఘుపతి చిత్రపటాలకు పాలాభిషేకం

నర్రావారిపాలెం(కర్లపాలెం): రైతుల పక్షపాతి సీఎం వైఎస్ జగన్ అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు పేర్కొన్నారు. నర్రావారిపాలెంలో శుక్రవారం రైతులతో కలసి సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే కోన చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతుల ఖాతాకు నగదు జమ చేసిన అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గంగరాజు, సుబ్బారావు, బిక్షాలరెడ్డి, వీరయ్య, రమేష్, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.